





Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 15-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# మహిళా సంఘాల ఆర్థిక సాధికారతే గ్రామీణాభివృద్ధికి బలమైన పునాది

- ఐతోల్ గ్రామంలో ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా ప్రత్యేక అధికారి షఫియుల్లా విస్తృత పర్యటన
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన
- ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ పథకాల పూర్తి ప్రయోజనం అందేలా చర్యలు
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, జిల్లా ప్రజా పాలన ప్రత్యేక అధికారి బి. షఫియుల్లా

2లో

# ఓటర్ల నమోదు డిజిటలైజేషన్‌ను గడువులోగా 100 శాతం పూర్తి చేయాలి

ప్రతి ఓటరిని సంప్రదించి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి

రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

2లో

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత

- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల జిల్లా స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహిస్తాం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హత గల దివ్యాంగుడికి చేరేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



8లో




# మహిళా సంఘాల ఆర్థిక సాధికారతే గ్రామీణాభివృద్ధికి బలమైన పునాది



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో మంగళవారం జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫియుల్లా, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్‌తో కలిసి గ్రామంలో పర్యటించి గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, గ్రామ నర్సరీ, మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం, మహిళా సంఘాల స్నేహ గ్రూపుల కార్యకలాపాలను పరిశీలించి లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ముందుగా గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన షఫియుల్లా, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వం నుంచి అందుతున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రి లభ్యత వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి లబ్ధిదారు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆటంకాలు వచ్చినా అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉ కమిషనర్ షఫియుల్లా మాట్లాడుతూ...., రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. కేవలం ఇళ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి అంశాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకం, సంరక్షణ, నిర్వహణ తీరును పరిశీలించారు. మొక్కలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతూ గ్రామాలను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా మాత్రమే కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. మహిళలు తయారు చేస్తున్న యూనిఫారాల నాణ్యత, కుట్టు విధానం, పనుల నిర్వహణ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిశీలించి మహిళలను అభినందించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫారాల తయారీ వంటి కార్యక్రమాలు మహిళలకు స్థిరమైన ఆదాయ వనరుగా మారాలని ఆకాంక్షించారు. రోజుకు ఎన్ని ఏకరూప దుస్తువులు కుడుతున్నారని మహిళా సంఘాలతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సకాలంలో అందజేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం మహిళా సంఘాల స్నేహ గ్రూప్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మహిళలు చేపడుతున్న ఉపాధి కార్యక్రమాలు, పొదుపు అలవాట్లు, బ్యాంకు రుణాల వినియోగం, స్వయం ఉపాధి అవకాశాలు, ఆదాయ వృద్ధి వంటి అంశాలపై చర్చించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు చిన్న చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ముందుకు రావాలని ప్రోత్సహించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిలో విజయాలు సాధించాలని అయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, పేదల సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

# ఓటర్ల నమోదు డిజిటలైజేషన్‌ను గడువులోగా 100 శాతం పూర్తి చేయాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** ఓటర్ల జాబితా శుద్ధీకరణలో భాగంగా చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, ఈ నెల 24వ తేదీ లోపు పట్టణంలోని 31 పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అర్హుడైన ఓటరు వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా డిజిటల్ విధానంలో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం ఉదయం నాగర్‌కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న 112వ, 113వ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ కొనసాగుతున్న ఓటర్ల నమోదు డిజిటలైజేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా పట్టణంలోని 112వ పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న నమోదును పరిశీలించిన కలెక్టర్, అక్కడ మొత్తం 1,199 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు కేవలం 32 శాతం మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయిందని అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం 113వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ మొత్తం 1,540 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 33 శాతం మేర మాత్రమే నమోదు పూర్తయిందని తెలుసుకుని డిజిటలైజేషన్ పురోగతిని పెంచాలని ప్రతిరోజు 60 ఓటర్ల వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన ఓటర్ల వివరాలను యుద్ధప్రాతిపదికన నమోదు చేసి నిర్ణీత గడువులోపు లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., ఓటర్ల జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ఆధార పత్రం అని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో సక్రమంగా నమోదవడం, వారి వివరాలు ఖచ్చితంగా డిజిటలైజేషన్ కావడం ఎన్నికల పారదర్శకతకు ఎంతో అవసరమని, అందువల్ల ప్రతి బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) తనకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరిని స్వయంగా సంప్రదించి వివరాలను నమోదు చేయాలని సూచించారు. నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలో మొత్తం 31 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటి పరిధిలో 35,536 మంది నమోదిత ఓటర్లు ఉన్నారని మంగళవారం ఉదయం 8 గంటల వరకు 14,867 మంది ఓటర్ల వివరాలు మాత్రమే డిజిటలైజేషన్ ప్రక్రియలో నమోదు అయినట్లు ఆన్లైన్లో వెల్లడయ్యాయినీ కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఓటర్ల వివరాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి, ఈ నెల 24వ తేదీలోపు పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని, ప్రతి రోజు సాధించిన పురోగతిని సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు.



# నూతనంగా నియామకమైన మండల కాంగ్రెసు పార్టీ కమిటీకి,పిఎసీఎస్ పాలకమండలికి సన్మానం

**సన్మానించిన పిఎసీఎస్ మాజీ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి**

**ఆత్మకూరు(ఎం),జూలై14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో నూతనంగా నియామకమైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డికి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్ కి, మండల ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్ కి, పిఎసీఎస్ చైర్మెన్ గా నియామకమైన యాస లక్ష్మారెడ్డికి,పిఎసీఎస్ డైరెక్టర్లు పోతగానీ మల్లేశం గౌడ్ కి, ఋషి ధనుంజయ్య కి, శ్రీరాములు కి, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు బత్తినీ ఉప్పలయ్య గౌడ్ కి,పిఎసీఎస్ మాజీ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి ఘనంగా శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమై బాధ్యతలు స్వీకరించిన నాయకులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, కాంగ్రెసు పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా నియామకమైన కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులకు,పిఎసీఎస్ పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సర్ కార్యక్రమంలో యేల్మేటి అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిహెచ్ఎంసి 62వ డివిజన్ పరిధిలోని బాలాపూర్ గ్రామం బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న సర్ కార్యక్రమంలోని బిఎల్ఓ, మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన బిఎల్ఏలతో సమావేశమై కార్యక్రమాన్ని పరిశీలించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపిసీసీ సెక్రెటరీ యేల్మేటి అమరేందర్ రెడ్డి. సర్ కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎర్ర సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లు వంగేటి మధుసూధన్ రెడ్డి, రావుల లింగం, మేకల కిరణ్, మేకల మహేందర్, యువ నాయకులు చింతకింది భాను, సాయి, సాయి ముదిరాజ్, దిలీప్, కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.





# అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాల్వను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి

**పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ జరగాలి**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్**

**ఆత్మకూరు(ఎం),జూలై14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాల్వను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిచాలిని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగాలని రైతుల పక్షాన పోరాడుతామని తీర్మానించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురలీధర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బల ఇంద్రారెడ్డి,రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, పుల్లాయ గూడెం సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,లోడ్ బద్రి,కె. వెంకటేష్,టి. జితేందర్ రెడ్డి,ఎస్ సత్యనారాయణ చారి,బోయిన్ మచ్చగిరి, మెట్టు కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు నాగం సత్తిరెడ్డి, ఉప్పలయ్య, పొడుగు వెంకటేశం, బూడిది నరసింహ, మేడి సాగర్, భాష బోయిన లింగయ్య,కోరే లక్ష్మణ్,గజ్జెల్లి మధు,బొజ్జ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలని శివాజీ యువజన మండలి విజ్ఞప్తి

**ఆత్మకూరు(ఎం),జూలై14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామం మంగళవారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద (సర్)ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో బీఎల్ఓ లతో కలిసి ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారమ్ నింపని ఓటర్ల వివరాలను సేకరించి, వారికి వ్యక్తిగతంగా సమాచారం అందించి, వెంటనే ఫారమ్ నింపి సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఇంకా ఎవరైనా ఎన్యూమరేషన్ ఫారమ్ నింపకుండా ఉంటే, ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత బీఎల్ఓను సంప్రదించి ఫారమ్ నింపి సమర్పించాలని శివాజీ యువజన మండలి విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,యువజన మండలి సభ్యులు ఎండీ అజీమ్,సూరారం రాము,పాశం శేఖర్,ఎండీ షానూర్,తవిటి రాజు,పంజాల మధు,మల్ల క్రాంతి,గంగారాపు రాజు,నాతి వినయ్,కోరే హరీష్, ఉగ్గె ప్రమోద్, పాల్గొన్నారు.



# పటాన్‌చెరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు**

**సీపీఎం నేత కరికె రాజయ్య లేఖ**




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 14:** పటాన్‌చెరులో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె. రాజయ్య సోమవారం లేఖ పంపారు. ఆ లేఖలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, నాలుగున్నరేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఈ ఆసుపత్రి భవనం ఏడాది కిందటే పూర్తయి, అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో పాటు లక్షలాది మంది ప్రజలు నివసిస్తున్నారని, పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల సిగాచి పరిశ్రమ ప్రమాదంలో 54 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను ప్రస్తావిస్తూ, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటే అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ రహదారిపై తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో చికిత్స అందించేందుకు ఈ ఆసుపత్రి అత్యంత అవసరమని అన్నారు. రూ.300 కోట్లతో నిర్మించిన ఆసుపత్రి ప్రారంభం కాకుండా ఖాళీగా ఉండటం ప్రజాధనాన్ని వృథా చేయడమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న "ప్రజలందరికీ వైద్యం -- ఆరోగ్యవంతమైన తెలంగాణ" లక్ష్యానికి అనుగుణంగా పటాన్‌చెరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని మంత్రి దామోదర రాజనర్సింహను సీపీఎం తరపున కె. రాజయ్య కోరారు.

# కీటక జనిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి






**డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్**

**చెన్నూర్ సీహెచ్‌సీ, అర్బన్ పీహెచ్‌సీల్లో ఆకస్మిక తనిఖీ**

**వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాల్సిందే**

**ప్రతి మంగళ, శుక్రవారాల్లో 'డ్రై డే' పాటించాలి**

**మంచిర్యాల జులై 14 (క్రైమ్ మిర్రర్):** వర్షాకాలం ప్రారంభమైనందున కీటక జనిత, నీటి ద్వారా వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశించారు. మంగళవారం ఆయన చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంతో పాటు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో అందుతున్న ఓపీ, ల్యాబ్ సేవలను, నిపుణులైన వైద్యులు అందిస్తున్న చికిత్సలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చెన్నూర్ క్లస్టర్ పరిధిలోని అంగరాజుపల్లి, కోటపల్లి, వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.వైద్యులు, సిబ్బంది విధుల్లో తప్పనిసరిగా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రోజువారీ వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రభావిత గ్రామాల్లో ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, జాపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యపరచాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు,వార్డు సభ్యులు,పట్టణాల్లో కార్పొరేటర్ల సహకారంతో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలుషిత నీటి వల్ల టైఫాయిడ్, కలరా, వాంతులు, విరేచనాలు (అతిసారం) వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. దోమల నివారణకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఇళ్లలో 'డ్రై డే' పాటించేలా చూడాలన్నారు. కూలర్లు, పాత కొబ్బరి బొండాలు, కుండలు, మట్టి పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆశా,ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ తిరిగి వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, మాస్ మీడియా సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లను సందర్శించి వంట గదులు, సామాగ్రి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. 'స్టాప్ డయేరియా' కార్యక్రమంలో భాగంగా 5 ఏళ్ల లోపు పిల్లలున్న ప్రతి ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. 'రాపిడ్ ఫీవర్ సర్వే'లో భాగంగా సిబ్బంది రోజుకు 50 ఇళ్లను తనిఖీ చేసి జ్వర బాధితులను గుర్తించి చికిత్స అందించాలని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్‌లను ప్రాథమిక దశలోనే గుర్తించి మందులు అందించాలని, మాతా శిశు సంరక్షణలో భాగంగా 100 శాతం గర్భవతుల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, వంద శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో మొబైల్ ఎక్స్‌రే వాహనం ద్వారా క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తులను గుర్తించి ఉచిత వైద్యం అందించాలన్నారు. ఈ పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, ఎన్జీఓలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అరుణశ్రీ, వైద్యాధికారులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కృష్ణతేజ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, సీహెచ్‌ఓలు జగదీష్, కాకిరాల వెంకటేశ్వర్లు, పుట్ట సత్తయ్య, నాందేవ్, డీపీహెచ్‌ఎం ఆర్ఎస్ పద్మ, వసుమతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయిస్తే దుకాణాలు సీజ్ : కలెక్టర్ రాహుల్ శర్మ





- ఘన్‌పూర్ పీఏసీఎస్ ఎరువుల విక్రయ కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్‌ను ఉపేక్షించబోమన్న కలెక్టర్
- ప్రభుత్వ ధరలకే ఎరువులు విక్రయించాలని స్పష్టమైన ఆదేశాలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లాలో ఖరీఫ్ సాగు సీజన్‌లో రైతులకు యూరియా ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. యూరియా పేరుతో కృత్రిమ కొరత సృష్టించడం, నిల్వ ఉంచడం లేదా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. మంగళవారం ఘన్‌పూర్ మండలంలోని పీఏసీఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని స్టాక్ బోర్డు, యూరియా నిల్వలు, విక్రయ రిజిస్టర్లు, సరఫరా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అందుతున్నాయా, సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అనే అంశాలపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం కేంద్రానికి వచ్చిన రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి యూరియా అందుబాటులో ఉందా, కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా, ఎవరైనా అదనపు ధరలు వసూలు చేస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే యూరియా యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే విధానంపై రైతులకు అవగాహన ఉందా అని ప్రశ్నించి, ప్రతి రైతు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రసాయన యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించిన కలెక్టర్, దీని వల్ల ఎరువుల వినియోగం తగ్గడంతో పాటు పంటల దిగుబడి, నేల ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. జిల్లాలో యూరియా నిల్వలు, అవసరాలు, పంపిణీపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గత ఏడాది జూలై 14 నాటికి జిల్లాకు కేటాయించిన యూరియా పరిమాణం ఎంత, ఎంత మేర పంపిణీ జరిగింది, ప్రస్తుతం నిల్వలు ఎంత ఉన్నాయి, ఈ ఏడాది అవసరాలకు అనుగుణంగా సరఫరా పరిస్థితి ఎలా ఉందనే అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా కొరత లేదా అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులపైనా బాధ్యత నిర్ణయించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా. కుమారస్వామి, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అద్దె వాహనాల బిల్లులు పెంచి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

ఈ నెల 15వ తేదీన ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న అద్దె వాహనాల సేవలు నిలిపివేత

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కు అద్దె వాహన యజమానుల సంఘం వినతి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలకు గత అనేక సంవత్సరాలుగా అద్దె ప్రాతిపదికన వాహనాలను సమకూరుస్తున్న వాహన యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం కలెక్టరేట్లో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 2017 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అద్దె వాహనాల హైర్ ఛార్జీలలో ఎలాంటి పెంపు జరగకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జిల్లా అధ్యక్షులు అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ…. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయని, వాహనాల విడిభాగాల ధరలు, మరమ్మతుల ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియం, టైర్లు, ఇంజిన్ ఆయిల్, డ్రైవర్ల వేతనాలు, నిర్వహణ వ్యయాలు తదితర అన్ని ఖర్చులు పలుమార్లు పెరిగినప్పటికీ, ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న అద్దె వాహనాల బిల్లులు మాత్రం ఇప్పటికీ 2017 నాటి రేట్లకే పరిమితమై ఉన్నాయని తెలిపారు. దీంతో వాహనాల నిర్వహణ భారంగా మారి, వాహన యజమానులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని తెలిపారు. అదేవిధంగా, గత రెండు సంవత్సరాలుగా అద్దె వాహనాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. బ్యాంకు రుణాల ఈఎంఐలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, ఇన్సూరెన్స్ చెల్లింపులు, పన్నులు, డ్రైవర్ల జీతాలు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక మంది వాహన యజమానులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అద్దె వాహన యజమానుల సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 15వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తున్న అద్దె వాహనాల సేవలను నిలిపివేయాలని, నిరసన కార్యక్రమాలు తెలియజేయునట్లు నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని అద్దె వాహనాల హైర్ ఛార్జీలను ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, అలాగే గత రెండు సంవత్సరాలుగా వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను అత్యవసరంగా విడుదల చేసి వాహన యజమానులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అద్దె వాహన దారుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తే ప్రభుత్వ సేవలకు యథావిధిగా సహకరిస్తామని, లేనిపక్షంలో అద్దె వాహనాల సేవలను నిలిపివేయడం తప్ప తమకు మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్, వైస్ ప్రెసిడెంట్ శంకర్, సభ్యులు బాలరాజ్ గౌడ్, నరేందర్, సందీప్, రామకృష్ణ, శ్రీధర్ తదితర అద్దె వాహన యజమానుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మ పై అవమానకర వ్యాఖ్యలు దుర్మార్గం



**మంచిర్యాల జూలై 14(క్రైమ్ మిర్రర్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకమండలి సభ్యురాలు, బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన 82 ఏళ్ల ఈశ్వరమ్మ యాదవ్‌పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీసీ సమాజ్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్ విడుదల చేసిన ప్రకటనలో స్పందించారు. తన తండ్రి చిత్రపటం ఏర్పాటు చేయలేదనే కారణంతో ఓ వృద్ధ మహిళను, ప్రజాప్రతినిధిని అవమానించడం కుల దురహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నమ్మకంతో బీసీ మహిళకు అప్పగించిన బాధ్యతను సహించలేక ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో పదవులు కుటుంబ వారసత్వంతో కాకుండా అర్హత ఆధారంగానే లభిస్తాయని గుర్తుంచుకోవాలని సూచించారు. శివచరణ్‌రెడ్డిని వెంటనే యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తొలగించి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ ఘటనపై స్పందించి బీసీలకు క్షమాపణ చెప్పాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలను ఐక్యం చేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బీసీల ఆత్మ గౌరవాన్ని కించపరిచే వారిని ఉపేక్షించబోమని, ప్రతి అవమానానికి చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా సమాధానం ఇస్తామని నరెడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## వెల్దండలో ముగిసిన సుంకిరెడ్డి ఉచిత పోలీస్ కోచింగ్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాల కోసం ఏర్పాటు ఉచిత కోచింగ్ సెంటర్ మంగళవారం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ ఉద్యోగార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని.. కుటుంబానికి భరోసా కల్పించడంతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని ఆయన పేర్కొన్నారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న ప్రతి అభ్యర్థి క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, సమయపాలన పాటించడం ఎంతో ముఖ్యమని అన్నారు. గత 71 రోజులుగా శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా నిరుద్యోగ యువత కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా ఆంగ్ల, ఐటీ, భాషా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత పోలీస్ ఉద్యోగాల కలలకు బలమైన తోడ్పాటును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించి తమలో ఆత్మవిశ్వాసాన్ని నింపారని అభ్యర్థులు పేర్కొన్నారు.



## సీఎం పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన టిఆర్ఎస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రెస్ మీట్ భాగంగా తెలంగాణ రాష్ట్రం కాలేశ్వరం ప్రాజెక్టులో బి ఆర్ ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, పార్టీ నాయకుల రక్తంతో నీరు పారించాలని, అదేవిధంగా బండరాయి కట్టుకొని బావిలో దూకాలి అని హింసను, ఆత్మహత్యను ప్రేరేపించే విధంగా మాట్లాడాలని ఆరోపిస్తూ, పార్టీ రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో రేవంత్ రెడ్డి పైన పిటిషన్ ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో రేవంత్ రెడ్డి మీద ఫిర్యాదు ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్, కల్వకుర్తి పట్టణ యూత్ వింగ్ అధ్యక్షులు నక్క ప్రదీప్, మండల పట్టణ నాయకులు నిరటి మల్లేష్ , ముత్యాల రమేష్, శేఖర్, పరశురాములు , వార్డు సభ్యులు నరేష్ , వట్టేపు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం

-చౌటుప్పల్లో ఘనంగా వనమహోత్సవం..

-తిరుమల వెంచర్లో మొక్కలు నాటిన చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,

-మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్

**చౌటుప్పల్,జులై 14, క్రైమ్ మిర్రర్:** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. మంగళవారం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు తిరుమల వెంచర్లో మొక్కలు నాటే కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ సారథ్యంలో వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు,కో -ఆప్షన్ సభ్యులు,నాయకులు,కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమని అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరు తమ కర్తవ్యంగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ కోరారు. నాటిన ప్రతి ఒక్కరు కంటికి రెప్పలా కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.



## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**-- సీపీఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**



**చౌటుప్పల్, జులై 14,క్రైమ్ మిర్రర్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ కరపత్రం విడుదల చేశారు. మంగళవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తేదీ 15 న హైదరాబాద్లోని ఇంద్రపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులు, నిరుద్యోగ యువత, ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగ హామీని కేంద్ర బిజెపి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల కు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని. పోలీస్ శాఖలు ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నెలకు 5.వేల నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్లను, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను అన్నిటిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బత్తుల దాసు, తూర్పునూరు మల్లేశం, కందగట్ల ఆనంద్, కనకయ్య, చికూరు ఈదయ్య, జంగయ్య, రాములు, రాజు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్లో ఘనంగా ఎంఆర్పీఎస్ ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ

**సమాజ హక్కుల సాధనలో ఎంఆర్పీఎస్ పోరాటం చిరస్మరణీయం**

**జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ**



**హత్నూరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 14:** సంగారెడ్డి జిల్లా హత్నూరు మండలం దౌల్తాబాద్ గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) ఆధ్వర్యంలో ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ నాయకుడు డీజే రవి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దేవులపల్లి మహేష్ మాదిగ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు జెండాకు వందనం చేసి ఎంఆర్పీఎస్ ఆశయాలను మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ, ఎంఆర్పీఎస్ కేవలం ఉద్యమ సంస్థ మాత్రమే కాదని, మాదిగ సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సామాజిక శక్తి అని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలకు పైగా సాగుతున్న ఉద్యమం వేలాది మంది కార్యకర్తల త్యాగాలు, ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసమేనని, ప్రతి ఉపవర్గానికి సమాన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఎంఆర్పీఎస్ పోరాటం కొనసాగుతోందని తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సమాజ భవిష్యత్తు కోసం తన జీవితాన్ని ఉద్యమానికి అంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఎంఆర్పీఎస్ కీలక పాత్ర పోషించిందని, సామాజిక న్యాయం పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు ఉద్యమాలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. యువత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి విద్య, ఉపాధి, సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా దౌల్తాబాద్ గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా గౌరవ అధ్యక్షుడు గంధగల్ల వీరయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దేవులపల్లి మహేష్ మాదిగ, డీజే రవి, పిల్లమల్ల యాదగిరి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అనిల్ మాదిగ, పసుల శ్రీను, పారిశుద్ధ్య కార్మికులు, ఎంఆర్పీఎస్ కార్యకర్తలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా నారాయణ స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ధ్యేయంగా నారాయణ స్కూల్స్ ఎల్ పీ బ్రాంచ్ లో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. జూలై 14న పాఠశాల ప్రాంగణంలో ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. బాధ్యతాయుతమైన నాయకత్వం, క్రమశిక్షణ, ప్రతిభను చాటుతూ నేటి విద్యార్థులే రేపటి సమాజ మార్పునకు కారకులు కావాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ క్యాబినెట్ ఎన్నికలను ఏర్పాటు చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని తమ నాయకులను ఎన్నుకున్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ సభ్యులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి జన్మదిన వేడుకలు కల్వకుర్తిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ లు రమాకాంత్ రెడ్డి,చిత్తరి శ్రీనివాసులు, జిల్లెల సర్పంచ్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్ముల శ్రీకాంత్,ఉప సర్పంచ్ రవి, నాయకులు జహంగీర్, పడకంటి వెంకటేష్, జిల్లెల్ల మహేష్, దున్న సురేష్,శ్రీశైలం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పనులను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలి




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(నాగర్ కర్నూల్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్, కార్యదర్శి, ప్రజా పాలన జిల్లా ప్రత్యేక అధికారి బి. షఫీయుల్లా అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు భద్రత, మొక్కల పెంపకం, ప్రజారోగ్య పరిరక్షణ వంటి కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించే విధంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ, జిల్లా ప్రణాళిక, జిల్లా పంచాయతీరాజ్, మైనారిటీ సంక్షేమ, పశుసంవర్ధక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, డీఆర్‌డీఏ, డీఎంహెచ్‌వో, రెవెన్యూ తదితర శాఖల జిల్లా అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై విస్తృత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, భవిష్యత్ కార్యాచరణపై శాఖల వారీగా సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి షఫీయుల్లా మాట్లాడుతూ.... గత నెలలో జిల్లాలో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం సిద్ధం చేసిన నివేదిక ఆధారంగా హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమక్షంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రగతిని వివరించినట్లు తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా పాలన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న తీరు రాష్ట్ర ప్రభుత్వ దృష్టిని ఆకర్షించిందని, జిల్లాలో అధికారులు చూపుతున్న చొరవపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన వెల్లడించారు. వ్యవసాయ రంగంలో జిల్లా అధికారులు చేపట్టిన చర్యలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, సుమారు 18 వేల మంది రైతులకు నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించి వ్యవసాయంలో వినియోగించేలా చేసిన చర్యలు రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకున్నాయని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు చేరువ చేయడం ద్వారా ఉత్పాదకత పెరగడంతో పాటు ఎరువుల వినియోగం కూడా సమర్థవంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక తొలి విడత జిల్లాలో విజయవంతంగా పూర్తయిందని, ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు త్వరలోనే రెండో విడత కార్యక్రమాన్ని సైతం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. రెండో విడత ప్రారంభానికి ముందే అన్ని శాఖలు తమ తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకొని, గ్రామాల వారీగా చేపట్టాల్సిన పనులను గుర్తించి అమలు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడతలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను శాఖల వారీగా పరిశీలించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామం అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. జిల్లాలో ప్రతి శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై రాష్ట్రస్థాయిలో నిరంతర సమీక్ష జరుగుతోందని ఆయన తెలిపారు. శాఖలు చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాలు, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగిస్తున్న విజయగాథలను సకాలంలో రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొంటూ, ఎల్-3 జాబితాలో అర్హత పొందిన లబ్ధిదారులకు గృహాల మంజూరు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలపై రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు. పేద కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో భవనాలు లేని 134 గ్రామపంచాయతీలకు కొత్త పంచాయతీ భవనాల నిర్మాణం కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతులను పొందేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణం గ్రామ పరిపాలనను మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలోని సుమారు 11 లక్షల పశువులకు డీ-వార్మింగ్ మందుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాకు చేరేలా అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు. పశుసంపద ఆరోగ్యవంతంగా ఉంటే రైతుల ఆదాయం పెరుగుతుందని, పాల ఉత్పత్తి, పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు. మినుములు, పెసర్లు, కూరగాయలు, ఉద్యాన పంటలు వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సలహాలు అందించడంతో పాటు విత్తనాలు, ఎరువులు, సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాలల బాలికలతో 450 స్నేహ గ్రూపులను ఏర్పాటు చేసి మాక్ పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకున్న కార్యక్రమమని ప్రత్యేక అధికారి షఫీయుల్లా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెంపొందుతున్నాయని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో తల్లి శిశువుల రక్తహీనత సమస్యను తగ్గించేలా జిల్లాలో బాలామృతం పంపిణీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో నిర్వహిస్తున్న శాఖలోని ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. అదేవిధంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, డ్రగ్స్ నియంత్రణ అవగాహన ర్యాలీలు, రోడ్డు భద్రత కార్యక్రమాలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు, మొక్కల పెంపకం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, ప్రజా పాలన రెండో విడతలో నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రత్యేక అధికారి బి. షఫీయుల్లా సూచించారు. అదేవిధంగా జిల్లాలో షాదీ ముబారక్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి లబ్ధిదారులకు డబ్బులు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఓటు మన హక్కు.. మన గుర్తింపు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని తిరుమణి రాఘవేందర్ గౌడ్ అన్నారు. వెల్ జాల్ గ్రామ పంచాయతీ భవనంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా (ఎస్ ఐ ఆర్) ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి పార్టీ యువనేత తిరుమణి రాఘవేందర్ గౌడ్ కోరారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్న బిఎల్వో కు గానీ, బి ఎల్ ఎ లకు గాని తెలపాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందరు తీసుకొచ్చి బిఎల్వో ద్వారా పూరించి తమ ఓటు ను కాపాడుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఓటు జాబితా సవరణ కార్యక్రమం సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని చెప్పారు.నిర్లక్ష్యం చేయకుండా పేరు నమోదు, మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఫామ్స్ నింపి ఇవ్వకపోతే మీ ఓటు హక్కు మీరు కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఘనంగా డిసిసిబి చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు..హైదరాబాద్ లో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ కలిసి తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రసాదం అందజేసి, శాలువాతో సన్మానించి పూల మొక్క అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.పలువురు సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రొద్దుటూరు పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రొద్దుటూరులో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై పద్మ ఈగల్ బృందంతో కలిసి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళలు మరియు చిన్నారుల భద్రత, రహదారి భద్రతా నియమాలు, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే డాగ్ తేజా, హ్యాండ్లర్ ఆంజనేయులు, ఈగల్ బృందం సభ్యులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## దళితులపై కుల వివక్షను అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**చౌటుప్పల్, జూలై 14, క్రైమ్ మిర్రర్ :** దేశంలో ఇప్పటికీ దళితులపై కుల వివక్ష, సామాజిక అణచివేత, దాడులు కొనసాగుతుండడం అత్యంత ఆందోళనకరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు అన్నారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులు భూహక్కులు, ఉపాధి, గృహాలు, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల విషయంలో ఇప్పటికీ వివక్షను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దళితుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి, వారికి ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని గంగాదేవి సైదులు ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కార్యదర్శులు యాట బాలరాజు, చింతల సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, మానే సాలయ్య, మండల నాయకులు యాట ముత్యాలు, పొట్ట వెంకటయ్య, నేరేడు మహేష్, జంగం అంజయ్య పాల్గొన్నారు.

## ఎస్ఐ సీతా పాండుని సన్మానించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్

**సంస్థాన్ నారాయణపూరశీ, జూలై 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై సీతా పాండుని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ ఎస్సైకి నూతన బాధ్యతల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, కిషోర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**చౌటుప్పల్, జులై 14, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం ఆర్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమావాస్య సందర్భంగా చౌటుప్పల్ బస్టాండ్ వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచి కంటి భాస్కర్ హాజరై వారి చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం మంచి కంటి భాస్కర్ గుప్తా మాట్లాడుతూ.. అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని తన చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య సంఘ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, తడకమల శ్రీనివాస్,నాంపల్లి శ్రీనివాస్,దాచేపల్లి విజయ్, దాచేపల్లి శ్రీనివాస్,నీల సత్యనారాయణ, నీల రమేష్, వీరబ్రహ్మ శోభన్ బాబు, మంచి కంటి రమేష్,సతీష్ కుమార్, చెరుకు అశోక్,సముద్రాల శీను, గుడిపాటి రవి,జువెలరీస్



గుండ్ల, జనార్ధన్,సముద్రాల శీను, సత్యనారాయణ,వీర బ్రహ్మ శోభన్ బాబు, వీరమల్ల సూర్యనారాయణ, దాచేపల్లి సుధాకర్, దాచేపల్లి రవి, ఇడుపుల అశోక్, తాడేపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం

**-బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వసతుల కల్పనలు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్ విమర్శించారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంగళవారం ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ కూడా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ రాకపోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కనీస మౌలిక వసతుల కల్పనలో కానీ ఉపాధ్యాయుల సర్దుబాటులో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయిపోయినప్పటికీ ఇప్పటికీ పాఠ్య పుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులకు విద్యాబోధనకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని అవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కార్పొరేట్ పాఠశాలకు కొమ్ముకాస్తూ, ప్రైవేటు పాఠశాలలకు వెన్నుదన్నుగా ఉంటూ ప్రభుత్వ పాఠశాలలను అదేవిధంగా గురుకుల పాఠశాలలను నీరుగారుస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత 100 మందికి పైగా విద్యార్థులు చనిపోయారని కొన్ని వేల సంఖ్యలో విద్యార్థులకు అస్వస్థకు గురయ్యారని పేర్కొన్నారు. మొన్నటికి మొన్న నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ గురుకుల పాఠశాలలో కూడా విద్యార్థులు



అస్వస్థకు గురి అయిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇకనైనా గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడంతోపాటు నాణ్యమైన విద్యను భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ,కల్వకుర్తి పట్టణంలో కుప్పలు తెప్పలుగా ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేసుకుంటూ పాఠశాలలోనే పుస్తకాలు, కాపీలను, దుస్తులను అమ్ముతుంటే విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని వీటి పైన ప్రభుత్వం వెంటనే టాస్క్ ఫోర్స్ నియమించి తనిఖీలు చేపట్టాలని గణేష్ డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలలో విద్యా బోధించేటటువంటి ఉపాధ్యాయులకు కనీసం అర్హత బి.ఈడి కూడా లేకపోవడం విద్యా బోధకులుగా యాజమాన్యాలు తక్కువ జీతాలకు దొరుకుతారని సరైన విద్యార్హత లేని వారిని పాఠశాల ఉపాధ్యాయులుగా నియమిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్లు

## అన్నపూర్ణ అమ్మవారి అనంత కృపతో, కోరుట్ల లో 12 వ సారి విజయవంతమైన అన్నప్రసాద సేవ!

**క్రైమ్ మిర్రర్ (కోరుట్ల )జూలై 14:** ధర్మ ప్రచార సమితి, కోరుట్ల ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, సేవాభావంతో అత్యంత ఘనంగా జరిగింది. సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి, అన్నపూర్ణ మాత కృపకు పాత్రులయ్యారు. ఆకలితో వచ్చిన ప్రతి ఒక్కరూ తృప్తిగా భోజనం చేసి ఆనందంగా వెళ్లడం... మా సేవకు దక్కిన గొప్ప దైవానుగ్రహం. కార్యక్రమంలో శ్రీ సంకల్ప విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, అన్నపూర్ణ మాత పూజ, అనంతరం గోపూజను ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ ఫణీంద్ర శర్మ వైదికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ తోట గంగాధర్, శ్రీ టీవీ శేఖర్ , శ్రీమతి రెంజర్ల కల్యాణి, దేవాలయ కమిటీ అధ్యక్షులు శ్రీ కొత్త సురేష్, పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ మహత్తర సేవా యజ్ఞంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి భట్టు హరికృష్ణ, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వనపర్తి చంద్ర మోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, సభ్యులు పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సాదిగే మహేష్, మంచాల రాజలింగం, శ్రీపతి రమేష్, కంఠం సదాశివ, అందె శివతో పాటు అనేక మంది మహిళలు, యువత, పట్టణ ప్రముఖులు సేవాభావంతో పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య రోజున పితృదేవతల ఆశీస్సులు పొందాలనే పవిత్ర సంకల్పంతో ఈ అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం కోరుట్ల పట్టణంలో నిరంతరం నిర్వహించబడుతోంది. ఈ మహత్తర సేవ పూర్తిగా ప్రతి నెల కేవలం ?200 విరాళం అందిస్తున్న “అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవా గ్రూప్” సభ్యుల సహకారంతోనే కొనసాగుతోంది.



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత

**క్రైమ్ మిర్రర్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం, వారి జీవనోపాధి, పునరావాసం, విద్య, ఉపాధి, గృహ వసతి తదితర అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల సంక్షేమ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని, వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు తమ సమస్యలను, వినతులను నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని శ్రద్ధగా విన్న కలెక్టర్, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “దివ్యాంగుల సంక్షేమం ఒక ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, సమాజం మొత్తం పంచుకోవాల్సిన బాధ్యత. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి దివ్యాంగుడికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దివ్యాంగులకు అవసరమైన సేవలు ఒకే వేదికపై అందే విధంగా శాఖల మధ్య సమన్వయం పెంచాలి” అని సూచించారు. దివ్యాంగుల సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ప్రతి నెల జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలును కూడా నిరంతరం పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు.

### దివ్యాంగులు ప్రస్తావించిన ప్రధాన సమస్యలు

సమావేశంలో దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పలు కీలక అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిలో ప్రధానంగా:

ఇందిరమ్మ గృహ స్థలాలను కేటాయించి దివ్యాంగుల కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల ఒకేచోట నివాసం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. కలెక్టరేట్‌లో దివ్యాంగుల కోసం ప్రత్యేక సింగిల్ విండో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల వివిధ శాఖలకు తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులను ఇతరులతో కాకుండా దివ్యాంగులతోనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి కల్పించిన రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీమ్ (జు=హా) ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ప్రత్యేక సదరం వైద్య శిబిరాలు నిర్వహించి, సదరం ధ్రువీకరణ పత్రాలు అందరికీ త్వరగా జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులు వివాహం చేసుకున్న కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ గృహాల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

### అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

సమావేశంలో వచ్చిన ప్రతి సమస్యను సంబంధిత శాఖలు వెంటనే పరిశీలించాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించగల అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిష్కారం కోసం ప్రభుత్వానికి పంపాల్సిన ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా సిద్ధం చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి దివ్యాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు పారదర్శకంగా, వేగవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి దమయంతి, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, రాజశేఖర్ , రాములమ్మ, నిరంజన్ ,వివిధ శాఖల అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతి ప్రజలకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి.

**క్రైమ్ మిర్రర్ (కోరుట్ల )జూలై 14:** తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు. పేద మధ్యతరగతి ప్రజల కొండగా ముఖ్యమంత్రి సహాయనిది నిలుస్తోందని అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన 9 లక్షల 54 వేల 500 రూపాయల విలువ గల 23 చెక్కులను కాంగ్రెస్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 9 లక్షల 54 వేల 500 రూపాయల విలువగల 23 చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇప్పటివరకు సుమారు 7 కోట్ల 50 లక్షల రూపాయల విలగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి వైద్య ఖర్చు



నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.కృష్ణయ్య సత్యగ్రహ దీక్షకు సంఘీభావం తెలియజేసిన నలపరాజు రమేష్

**చౌటుప్పల్, జులై 14,క్రైమ్ మిర్రర్ :** ఫీజుల స్కీమ్ రద్దు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ కుట్రలను ఖండిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అతిథిగా హాజరై ఆర్ కృష్ణయ్య చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నలపరాజు రమేష్ మాట్లాడుతూ... ఫీజుల స్కీమ్ రద్దు కుట్ర విరమించుకోవాలన్నారు. 8000 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలన్నారు. అలాగే పాత విధాన పద్దతి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శివ చరణ్ రెడ్డి పై కేసు నమోదు చేయాలి.

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని కోరుతూ మంగళవారం చిట్యాల యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సిఐ కి ఫిర్యాదు చేశారు. ఈశ్వరమ్మ ను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా ఒక బీసీ మహిళను కించపరుస్తూ మాట్లాడిన శివ చరణ్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గుండెబోయిన సైదులు, ఏర్పుల పరమేష్, మెండే వెంకన్న, ఏళ్ళ మల్లేష్, ఏర్పుల స్వామి , ఆగు అశోక్, ఏళ్ల శేఖర్, చింతపల్లి ప్రవీణ్, కడారి దేవి, మద్ది మధు, పోషబోయిన నరసింహా, మేకల బిక్షం, రేముడాల మధు తదితరులు పాల్గొన్నారు

